# 1, 2 పేతురు పత్రికలను చదువుట

## Reading I & II Peter

మొదటి భాగము, "యాకోబు పత్రిక చదువుట" నందలి ఐటమ్ 'ఎ' నందు "పత్రిక చదువుటకు మరియు వ్యాఖ్యానించుటకు బైబిలు సూత్రములు" అను శీర్షికగల భాగమును దయచేసి మరల ఒకసారి చదవండి. పేతురు పత్రిక చదువుటకు కూడ అవే సూత్రములు అన్వయించుదము. పేతురు రెండవ పత్రికలోని అతని ప్రవచనము లను అర్థము చేసికొనననంతవరకు, మనమతని మొదటి పత్రికను సరిగా అర్థము చేసికొనలేమనుట వాస్తవము. బయట నుండి మరియు లోపలినుండి వేటినైతే సంఘము ఎదుర్కొనబోతుందో వాటి గురించే ఈ ప్రవచనాలు చెప్పబడినవి. అతని రెండు పత్రికలు వ్రాయుటలోని ఉద్దేశం ఒకటే-"చర్య కొరకు మీ మనసులను సిద్ధపరచుకొనండి" (1 పేతురు 1:13; 2 పేతురు 3:1). అయినప్పటికి, పత్రికల యొక్క విషయము, ఉద్దేశము వేరువేరుగా ఉన్నవి.

పేతురు, రెండు పత్రికలకు మొదటి శతాబ్దపు ప్రమాణిక రూపమును వాడినాడు. ఈ రూపము అపొస్తలుడైన పౌలు ద్వారా వరుసగా వాడబడినది. క్రిందివ్వబడినవి పేతురు పత్రికలోని మొదటి నాలుగు విషయాలు. గ్రహీతలు బాగుగా ఎరిగిన కొన్ని బోధలను అర్థముచేసికొనలేని వారికొరకు వ్యాఖ్యానములు జతచేయబడినవి. పత్రిక చదువుట కొరకు ఇది మరియొక సూత్రము. గ్రహీతలకు ఏమి తెలుసో దానిని మనము ఎరిగియుండాలి. పేతురు పరిపక్వతగల క్రైస్తవులకు వ్రాసియుండుట వలన, సంగతులు వారికి బాగా తెలుసు మరియు వారు యేసుక్రీస్తు సువార్తనందు నాటబడియున్నారు (2 పేతురు 1:12).

**మొదటి సంగతి: గ్రంథకర్త యొక్క పరిచయము**

*"యేసుక్రీస్తు అపొస్తలుడైన పేతురు"* — *1 పేతురు 1:1*

*"యేసుక్రీస్తు దాసుడును అపొస్తలుడునైన సీమోను పేతురు"* — *2 పేతురు1:1*

యాకోబు తాన్నుతాను "దేవుని యొక్కయు ప్రభువైన యేసుక్రీస్తు యొక్కయు దాసుడు" అని పరిచయం చేసికొనినాడు (యాకోబు 1:1). ప్రభువైన యేసుక్రీస్తునకు వారి పరిచర్యలో పేతురు, యాకోబు పాత్రలలో గొప్ప వ్యత్యాసము ఉన్నది. పేతురు అపొస్తలుడు, ఇది ఒక ప్రత్యేకమైన కార్యాలయము కాబట్టి దాని కొరకు యేసు పండ్రెండు మందికి తర్ఫీతునిచ్చాడు. పండ్రెండు మందిలో పదకొండుగురు మరియు క్రొత్తగా నియమింపబడిన వానితో కలిపి, యేసుపరమునకు తిరిగివెళ్ళిన తరువాత ఆయనను సేవించుటకు అపొస్తలులుగా స్థిరపరచబడినారు (అపొ. కార్య. 1:19, 26). పౌలు తరువాత ప్రత్యేకమైన పిలుపును అందుకొన్నాడు (అపొ. కార్య. 9:4-6, 15, 16). అపొస్తలులు వివిధ సంఘములపై అధికారమివ్వబడినారు (2 కొరింథీ. 10:8). వాస్తవానికి, యాకోబు ప్రభువు యొక్క సహోదరుడు అయినట్లయితే, పేతురు, యాకోబు ఇరువురు ఒక సంఘములో సంఘపెద్దలుగా సేవచేసి ఉంటారు (అపొ. కార్య. 15:13; 21:18; గలతీ. 1:19; 1 పేతురు 5:1).

పెద్దలు పై విచారణ కర్తలుగా సేవచేస్తారు. అయితే వారు ఏ సంఘములో అయితే నియమింపబడినారో అక్కడ మాత్రమే సేవచేయవలెను (అపొ. కార్య. 14:23). సంఘములపై పై విచారణకు పూనుకొను అపొస్తలుడు, అతడు యేసుక్రీస్తు ద్వారా పరిశుద్ధాత్మవలన నడిపింపబడినవాడై క్రీస్తుతో సహనిర్మాణకుడవుతాడు (యోహాను 16:12-15; అపొ. కార్య. 18:9-11; 1 కొరింథీ. 3:10-11; 2 కొరింథీ. 10:13; 12:19-21). క్రైస్తవులందరూ సార్వత్రిక సంఘమునందు పరిచర్య చేయవచ్చును అయితే, ప్రతి సభ్యుడు తాను క్రీస్తుశరీరమైన ఏ సంఘమునందు సభ్యుడైయున్నాడో అచట తప్పక పనిచేయవలెను (రోమా 12:4-8; 1 కొరింథీ. 12:12-27). తనకు తాను దాసుడుగా పరిచయం చేసికొనినాడు. అపొస్తలుడనే తన గుర్తింపునకు పేతురు తన రెండవ పత్రికలో దాసుడు అని జతచేశాడు. తన అపొస్తలత్వముతో పాటు పేతురు స్థానిక సంఘములో పెద్దగా సేవచేసినాడు; అందుకే ఆయన అపొస్తలుడు, పెద్ద అని వ్రాశాడు.

గ్రంథకర్తలు తమ్మును తాము పరిచయం చేసికొనిన విధానము మనము పత్రికలు చదివే విధానముపై ప్రభావం చూపుతాయి. ఉదాహరణకు, "ఈయన నా ప్రియ కుమారుడు ఈయన యందు నేను ఆనందించుచున్నాను అను శబ్దము మహా దివ్యమహిమనుండి ఆయన యొద్దకు వచ్చినప్పుడు" 2 పేతురు 1:17; లూకా 9:28-36, పేతురు గలిలయలోని పర్వతముపై యేసుతో తన హాజరును నొక్కి చెప్పాడు. "నా గుడారము త్వరగా విడిచిపెట్టవలసివచ్చునని యెరిగి" 2 పేతురు1:13, 14 అను తన ప్రవచన రూపక ప్రకటన సందర్భములో అతడు యేసుతో ఈ సంబంధమును కలిపాడు. పత్రిక రచయిత యొక్క యోగ్యతలు ఇవి, వీటిని గూర్చియే ధ్యానించబోతున్నాము.

**రెండవ సంగతి: గ్రహీతల యొక్క పరిచయము**

**మొదటి పత్రిక:** "ఏర్పరచబడినవారు-అన్ని దేశములలో చెదరియున్నవారు" 1:2

**రెండవ పత్రిక:** "దేవుని యొక్కయు రక్షకుడైన యేసుక్రీస్తుయొక్కయు నీతినిబట్టి, మా వలెనే అమూల్యమైన విశ్వాసము పొందినవారికి" 2 పేతురు 1:1.

"ఏర్పరచబడినవారు" అను మాట eklektos అను గ్రీకు మాట నుండి తర్జుమా చేయబడినది. ఇది రెండు మాటల కలయిక. ek అనగా "నుండి," lego అనగా "కలిసి, ఎన్నుకొను"

Vines Expository Dictionary of Biblical Words చూడండి. తత్ఫలితముగా, దేవుడు కృపలయందు మరియు యేసుక్రీస్తు సత్య సువార్తయందు విశ్వాసముగల ప్రజలను "ఎన్నుకొన్నాడు" దేవునిచేత ఎన్నుకొనబడుట ద్వారా క్రైస్తవులు "దేవుని ఏర్పరచబడిన వారు"గా గుర్తింపు కలిగి యున్నారు.

యేసు కూడా దేవుని చేత ఎన్నుకొనబడినవాడే (యోహాను 1:17; లూకా 23:35). ఆయన "ఏర్పరచబడినదియు అమూల్యమును సజీవమునైన రాయి." ఆయన "ఏర్పరచబడిన దేవుని ప్రజలను" దేవుని కుమారులుగా అభివృద్ధిపరచుటకు మూలరాయి అయినాడు (2 పేతురు 2:4-10) మానవుల సహాయము, ప్రభావము లేకుండానే దేవుడు తన ఏర్పాటును చేసికొని యున్నాడు. దేవుని ఇశ్రాయేలు యొక్క నిజగుర్తింపును గురించి పరిశుద్ధుల ప్రయోజనము కొరకు పౌలు రోమా 9:10-29లో నిర్వర్తించిన కార్యమిదే (రోమా 11:7). నీతిని మరియు "క్రీస్తునందు" కృపలను గూర్చి జగత్తుపునాది ముందే దేవుని ఎన్నికలు చేయబడినవి. దేవుడు మానవులను ఎందుకు సృజించెననుటను గూర్చిన సత్యము, ఆయన నిత్యరాజ్యములో కుమారులుగా ఉండుట కొరకు సృజించెను (ఎఫెసీ. 1:3, 4-6; రోమా 8:29; 2 తిమోతి 1:8-10; 1 పేతురు 1:20-21).

ఆయన పత్రిక యొక్క క్రైస్తవ గ్రహీతలకు పేతురు ఇచ్చిన ఉపోద్ఘాతము వారికి కొన్ని సత్యములు గుర్తు చేయవలసిన అవసరమున్నదని అతడు అనుకొనినట్లు సూచిస్తుంది. అతడు, "కాబట్టి మీరు ఈ సంగతులను తెలిసికొని మీరంగీకరించిన సత్యమందు స్థిరపరచబడియున్నను, వీటిని గూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయటకు సిద్ధముగా ఉన్నాను" అంటున్నాడు (2 పేతురు 1:12). వారికి బోధపరమైన లేక ఆత్మసంబంధమైన ఎదుగుదల సమస్య ఉన్నందున అతడు వారికి వ్రాయలేదు. మన రెండు పత్రికల ధ్యాన సమయములో, అతడు ఎందుకు వ్రాశాడు అను స్పృహను కొనసాగించవలెను. వారు తొట్రుపడినందున, వారిని తొట్రుపాటు నుండి కాపాడుటకు ఆయన వ్రాయలేదు (2 పేతురు 1:10). ఈ పత్రికల యొక్క ఉద్దేశము, "మీరు నీతి విరోధుల తప్పు బోధవలన తొలగింపబడి, మీకు కలిగిన స్థిరమనస్సును విడిచి పడిపోకుండ కాచుకొనియుండుడి" 2 పేతురు 3:17 అని ఏర్పరచబడిన వారిని హెచ్చరిం చుట.

పౌలు ఎఫెసీ సంఘ పెద్దలతో,"నేను వెళ్ళిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును; వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమవెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు" అపొ. కార్య. 20:29, 30 అని చెప్పి యున్నాడు. పౌలు అనేక పత్రికలు వ్రాసిన తరువాత పేతురు వ్రాసియున్నాడు. అజ్ఞాను లైన బోధకులు మరియు అధ్యాపకులు వారి సొంత నాశనకరమైన దురాశననుసరించి ఇంతకముందే పౌలు వ్రాతలను నాశనం చేస్తున్నారు. (2 పేతురు 3:15-18). వారి సాతాను దాడుల నెదుర్కొనునట్లు సంఘ సభ్యులను బలపరచుటకు పేతురు వ్రాశాడు (1 పేతురు 5:8).

ఒక విధముగా గ్రహీతల క్రొత్త క్రైస్తవ గుర్తింపునకు సహాయపడుటకు వారిని బలపరచాలని అతడు అనుకొనియుండవచ్చును. విశ్వాసుల నిజ గుర్తింపు కొరకు దయచేసి 1 పేతురు 2:9, 10 చదవండి. వారు ఏర్పరచబడిన దేవుని ప్రజలవుట వలన, వారు "లోకములో పరాయివారుగా జీవించారు. క్రైస్తవులు దేవునితో గుర్తింపు కలిగిఉంటారు, కాని లోకముతో కాదు (యోహాను 18:36, 37; యాకోబు 4:4; 1 యోహాను 2:15-17). మనము ఒకేసారి "లోకము చేత ఎన్నుకొనబడిన వారము," "దేవుని చేత ఎన్నుకొబడినవారము" కాలేము. మన గుర్తింపు కృప ద్వారా కలిగినది. సువార్తయందు విశ్వాసము కలిగిన వారిని గూర్చిన సత్యమిది. సువార్త కృపను గూర్చిన సత్యము, అయినప్పటికి, అది దేవుని యొద్ద నుండి మానవుల కొరకు అనేక కృపలను కలిగియున్నది.

మనస్సులో, మనసాక్షిలో పరిపక్వతచెందిన ప్రజలందరు పాపులయి ఆత్మీయ ముగా చని పోతారు. గ్రహీతలు తిరిగి జన్మింపక ముందు కృపా సత్యములు లేనటువంటివారై లోకమునందు సాతాను రాజ్యములో జీవించియున్నారు (1 పేతురు 1:14; 2:3, 10; 4:3; 2 పేతురు 2:20). వారు కొంతకాలము పాపములోను మరియు నిజజీవితము యొక్క జ్ఞానములేని స్థితిలో ఉన్నారు (1 పేతురు 2:9, 10, 14, 18; 2:25; 4:2). అందుకనే వారు తిరిగి జన్మించవలసిన అవసరం కలిగినవారైయున్నారు. వారి నూతన ఆత్మీయ పుట్టుకనందు దేవుని కుమారులు, కుమార్తెలుఅయ్యారు. (యోహాను 1:12, 13; 2 కొరింథీ. 6:17, 18; 1 పేతురు 1:23). మన ఆత్మీయ అభివృద్ధికి, దేవుని పిల్లలుగా క్రైస్తవుల గుర్తింపు చాలా ప్రాముఖ్యము. దేవుని కుమారులుగా గుర్తింపు అవసరం; ఎందుకంటే, దేవుడు క్రైస్తవుల ఆత్మలతో సాక్ష్యము పలుకుటకు పరిశుద్ధాత్మను అనుగ్రహిస్తున్నాడు. పరిశుద్ధాత్మ సమక్షము అన్నివేళలలో మనతోనుండుట వలన, మనమెవరమో మనమెరిగి ఉంటాము (రోమా 8:16). ఈ విధముగా మనము "క్రీస్తునందు" ఉన్నామని, క్రీస్తు మనలో ఉన్నాడని మనము తెలిసికొంటాము (1 యోహాను 3:24) "మీ జీవము క్రీస్తుతో కూడ దేవునియందు దాచబడియున్నది" కొలొస్స. 3:3.

పేతురు తన మొదట పత్రికలో ప్రార్థన అను నాలుగవ అంశములో, అతడు పరిచయము చేసిన విషయము "క్రైస్తవ విశ్వాసము యొక్క శ్రేష్ఠత" (1 పేతురు 1:3-5). పౌలు ప్రార్థనవలె, పేతురు ప్రార్థన కూడ పత్రిక అసలు విషయము (body) లోనికి ప్రవహించినది. దేవుని, యేసును స్తుతించు ఈ ప్రార్థన, పరలోకములో వారి స్వాస్థ్యము భద్రముగా ఉన్నదని గ్రహీతలకు నమ్మిక కలిగించుటకు అయిఉండవచ్చును. **"విశ్వాసము ద్వారా** దేవుని శక్తిచేత కాపాడుబడు మీ కొరకు,

ఆ స్వాస్థ్యము పరలోకమందు భద్రపరచబడియున్నది" 1 పేతురు 1:5 అని కూడా వారు నమ్మిక కలిగించబడిన ప్రజలైయున్నారు. క్రైస్తవులు, అబద్ధ బోధకులను, నాస్తిక తత్వవేత్తలను ఎదుర్కొను టకు వారిని సిద్ధపరచుటలో పేతురు ఎన్నుకొనిన మార్గములలో ఇదొకటి.

మానవ జాతి ఆత్మల యొక్క ఉత్కృష్ట సహజావసరతలైన భద్రత, ఘనత మరియు మహిమ యొక్క తృప్తి కొరకు, ప్రతి క్రైస్తవుని గురి భౌతిక మరణం లేక యేసు పునరాగమనము. ఈ గురి ఎక్కడ ఉనికి కలిగి ఉంటుందో పేతురు తన గ్రహీతలకు జ్ఞాపకం చేసియున్నాడు-అది పర లోకములో ఉంటుంది. "అగ్ని చేత నాశనము" చేయబడు ఈ లోకమునందు మన సహజావసర తలకు తృప్తిని కలిగియుండలేము గాని, మన స్వాస్థ్యము తృప్తిని కలిగిస్తుంది (2 పేతురు 3:10). గ్రహీతల యొక్క ఉన్నత అవసరతలు మరియు వారి "ఆత్మీయ గుర్తింపు" కొర్కైన ఈ గురి, అతడు తన పత్రిక యొక్క పనిని ఎలా ప్రారంభించినాడో తెలుపుతుంది. ఈ లోకములో మిగిలిన వారి జీవితాలను "మన ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అనుభవజ్ఞాన విషయములో మిమ్మును సోమరులైనను నిష్ఫలులైనను కాకుండ చేయును" 2 పేతురు 1:8. కాబట్టి ఎలా జీవించవలెనో వారికి బోధించినాడు. క్రైస్తవులు తమ "పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసికొనుటకు" ఫలవంత మైన, ఉత్పాదకమైన జీవితాలను జీవించవలెను (2 పేతురు 1:10).

దేవుని పిలుపు మరియు 'ఆయన మహిమ గుణాతిశయము" నందలి విశ్వాసము భూమిమీద ఆయన మనలను తన కొరకు ఎన్నుకొనుటకు ముందు పోతాయి (1 పేతురు 1:1; 2 పేతురు 1:3). మన పిలుపు విషయములో మనము తప్పిపోయినట్లయితే, దేవుని పిల్లలుగా మన నిత్య జీవమును మరియు "ఏర్పరచబడిన వారి"గా మన స్థితిని కోల్పోయే ప్రమాదములోపడతాము. ఆ తరువాత పేతురు, "ఆదామునందు, క్రీస్తునందు" ఉండగా మానవులు ఉన్నత స్థాయిగల "ఆత్మీయ ఆలోచన" చేయవలెనను సవాలు వైపు కదలినాడు. క్రైస్తవులు, "దురాశను అనుసరించుట వలన లోకమందున్న భ్రష్టత్వమును... తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారు" 2 పేతురు 1:4 కావలెను. మన ఆత్మలు దేవుని దగ్గరనుండి వచ్చినవి కాబట్టి "దైవ స్వభావము"నకు తక్కువైనదేది కూడా మనము సృజింపబడిన ఉద్దేశమును మెచ్చు కొనదగినది కాదు. ఎందుకంటె, క్రైస్తవులు ఇంకా మంచి చెడ్డల తెలివితో "ఆదాము నందు" ఉన్నారు. క్రైస్తవులు ఎప్పుడూ, "ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి" రోమా 13:14.

**మూడవ సంగతి:** *"మీకు కృపయు సమాధానమును విస్తరిల్లును గాక" 1 పేతురు 1:2*

*"మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక" 2 పేతురు 1:3*

అపొస్తలుడైన పౌలు, తన యొక్క పత్రిక ప్రమాణిక రూపము మూడవ సంగతి కొరకు తన పత్రికలలో ఈ వరుసను జతచేసియున్నాడు. అపొస్తలుడైన యోహాను ప్రకటన గ్రంథములో దీనిని జతచేసినాడు కాని తన పత్రికలలో విడిచిపెట్టినాడు. ఈ ఆలోచన క్రొత్తనిబంధన పత్రికలలో మరియు ప్రకటన గ్రంథములో పదహారుసార్లు చెప్పిబడినది కాబట్టి దీనిని ఒక సాధారణ "రూపము"గా నిర్లక్ష్యము చేయకూడదు. క్రైస్తవ జీవితములో కృప బలవంతముగా ఏలుబడిచేయు శక్తి. "నిత్యజీవము కలుగుటకై, నీతి ద్వారా కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా ఏలును" రోమా 5:21. క్రైస్తవుల స్వనీతి ద్వారా నీతి పరిపాలించదు. కృప యొక్క పాలన, దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును పాపుల కొరకు సిలువకు పంపించుటను బట్టి తెలియబడిన ఆయన నీతి ద్వారా జరుగును (రోమా 1:17; 3:21-26; 5:17).

దేవుని సొంత నీతి కొర్కైన ఆయన విశ్వాస్యత, లోకములో పరిపక్వత చెందిన ప్రజల పాపముల కొరకు యేసు భౌతిక జీవితమును బలి ఇచ్చుట కొరకు ఆయన ఇష్టము ద్వారా తెలియజేయబడినది (హెబ్రీ. 9:15). సిలువపై యేసుబలి, అక్షయ బీజమైన శాశ్వతమగు జీవముగల దేవుని వాక్యము మానవజాతికి "తిరిగి జన్మించు" అవకాశమును ఇచ్చినది (1 పేతురు 1:17-23). మనము దేవుని వలన పుట్టియున్నాము; అయినప్పటికి, మనమింకా "ఆదామునందు" ఉండుట వలన, "విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడు" కృప అవసరమైయున్నాము. మన నూతన జన్మలో మన పాపములు "ఎప్పుడును జ్ఞాపకము చేసికొనబడని" ఫలితమును బట్టి మరియు విశ్వాసము ద్వారా నీతిమతులుగా తీర్చబడుట వలన కృపాసనముపై జీవించుటను బట్టి, మన అజ్ఞానము మరియు బలహీనతల పాపములను జయించుటకు ప్రయ త్నించుచుండగా, క్రైస్తవులు దోషారోపణ లేని మనస్సాక్షి కలిగియుండుటకు అనుమతింపబడుచున్నారు (అపొ. కార్య. 2:38; రోమా 3:21-26; 4:25; హెబ్రీ. 6:17-20; 8:10-12). దేవునితో మనము సమాధానము కలిగి యున్నాము. కాబట్టి ఆయన పరిశుద్ధాత్మ మనతో సహవసించి మనలను బలపరుస్తాడు (రోమా 5:1,5; గలతీ. 4:6). నిజముగా కృపాసమాధానములు సమృద్ధిగా మనవి. ఎందుకంటె, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవుని నుండి కలుగు కృపాసత్యములను గూర్చిన మన జ్ఞానము ద్వారా మనము విశ్వాసము కలిగియున్నాము గనుక.

**నాలుగవ సంగతి: స్తుతి లేక ప్రార్థన:** *"మన ప్రభువగు యేసుక్రీస్తు తండ్రియైన దేవుడు స్తుతింపబడునుగాక" 1 పేతురు 1:3.*

Eulogetos అను గ్రీకుమాట నుండి స్తుతి అను తెలుగు మాట తర్జుమా చేయబడినది. (eu=మంచి. Logos=మాట్లాడుటకు). దాని అర్థము మంచి సంభాషణ. 2 కొరింథీ. 1:3 మరియు ఎఫెసీ. 1:3లో అపొస్తలుడైన పౌలు ఈ మాటను ఉపయోగించినాడు. అయితే ఆయన 1 కొరింథీ.

1:4 మరియు ఫిలిప్పీ. 1:3లో eucharisteo అను గ్రీకు మాటను ఉపయోగించినాడు. దాని అర్థము కృతజ్ఞతగా ఉండుట- కృతజ్ఞత తెలుపుట. యేసు, "ఏడురొట్టెలు ఐదు చేపలు" కొరకు మత్తయి 15:36లో కృతజ్ఞతలు చెల్లించినప్పుడు ఈ మాటనే ఉపయోగించినాడు.

పేతురు తన రెండవ పత్రికలో ప్రమాణ పత్రిక రూపమునుఅనుసరించినాడు. అయితే అతని ప్రార్థన "కృపా సమాధానము" అను ప్రకటనతో ఆవాక్యమునందు కనుగొనబడినది. **"దేవుని గూర్చినట్టియు మన ప్రభువైన యేసును గూర్చినట్టియునైన అనుభవ జ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించునుగాక"** 2 పేతురు 1:2. పైన చెప్పిన మాటలు తర్జుమా చేయబడిన గ్రీకు మాటలు, ఇలా ఉంటాయి : కృప సమాధానము "విస్తరించును గాక " (గ్రీకులో ఇది ఒక మాట) "అనుభవ జ్ఞానము" వలన (ఒక్కమాట). క్రైస్తవులకు దేవుని గూర్చి ఉండవలసినది పైపై జ్ఞానము కాదు గాని, ఒక స్నేహితుడు, బంధువులాగా దేవుని, యేసు ప్రభువును మనమెరుగవలెను (1 పేతురు 1:15-17; 1 కొరింథీ. 1:21).

రెండు సందర్భములలోను, మానవుని యొక్క వాస్తవ శాశ్వత జీవితము ఏమిటను దానిని గూర్చిన మన జ్ఞానమును బట్టి, తండ్రియైన దేవుడు క్రైస్తవులకు ఏమి చేయుచున్నాడను దానిని గూర్చిన ప్రకటన అది. దేవుని, యేసుక్రీస్తును ఎరుగుట వలన ఈ జీవితమును గూర్చిన జ్ఞానము వస్తుంది (యోహాను 17:3; హెబ్రీ. 1:3). నిజ జీవితము మరియు నిత్య జీవము ఒకే పరిమాణము కలవి. "ఆయన (యేసు)లో జీవముండెను; ఆ జీవము మనుష్యులకు వెలుగైయుండెను" (యోహాను 1:4). పేతురు తన మొదటి పత్రికలో గ్రహీతల యొక్క "క్రొత్తజన్మ"ను గూర్చి మరియు వారి "అక్షయమైనదియు, నిర్మలమైనదియు, వాడబారనిదియునైన స్వాస్థ్యము" 1 పేతురు 1:4ను గూర్చి ఎడతెగక జ్ఞాపకము చేసియున్నాడు. రెండవ పత్రికలో, "దురాశననుసరించుటవలన లోక మందున్న భ్రష్టత్వమును... తప్పించుకొని, దేవ స్వభావమునందు పాలివారగునట్లు" 2 పేతురు 1:4 గ్రహీతలను, క్రైస్తవులను గూర్చిన ఉన్నత ఆత్మీయ స్థితికి నడిపించినాడు.

ఈ స్తుతి ప్రకటనల యొక్క పరిమాణము అనేక కృపలను గూర్చి మరియు గ్రహీతలు అనుభవిస్తున్న వాగ్దానములను గూర్చి "పేతురు యొక్క ఉన్నత జాబితాలో" ఉండి ఉండవచ్చును. "దేవుడు దయాళుడని వారు రుచి చూచి ఎరిగియున్నారు" 1 పేతురు 2:1 "నానా విధములైన శోధనలచేత, ప్రస్తుతమున కొంచము కాలము మీకు దుఃఖము కలుగుచున్నది" 1 పేతురు1:6 అయినప్పటికి వారు పొందిన బోధల యందు బహుగా ఆనందించుచున్నారు. పేతురు తన పత్రి కలలో వారు ఆలోచించుట కొరకు అనేక అంశముల దీర్ఘ జాబితాను విశదపరచినాడు. అతడీ సంగతులను "జ్ఞాపకము చేసి, నిర్మలమైన వారి మనస్సులను రేపుటకు" వ్రాసియున్నాడు. కాబట్టి వారు వారి మధ్యలోనికి ప్రవేశించుచున్న అబద్ధ బోధకులు, అపహాసకుల కొరకు సిద్ధపడి ఉంటారు.

మన తరువాత పాఠములో పేతురు పత్రికల యొక్క ఐదు, ఆరు సంగతులైన విషయము (body), ముగింపులను పరిశోధించుదము.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. అతని పత్రికలు చదువుటలో పేతురు విశ్వాస యోగ్యతలు ఎంత బలముగా ముద్రించ బడతాయి? అతని విశ్వాస యోగ్యతలు ఏమిటి?
2. "దేవుని ఏర్పరచబడిన" వారుగా పేతురు గుర్తించిన ప్రజలెవరు?

   అదే ప్రజలను సూచించుటకు యాకోబు, యోహానులు వేరు గుర్తింపు పదములను ఎలా ఉపయోగించినారో దయచేసి వివరించుము. సంఘమును, రోమాలోని పరిశుద్ధులకు వ్రాసిన పత్రికలో "క్రీస్తు సంఘములు"గా కొరింథులోని సంఘమును "దేవుని సంఘము"గా గుర్తించుటకు అపొస్తలులు ఎందుకు స్వేచ్ఛను కలిగియున్నారో నీ జవాబులను ఎలా వివరిస్తావు?
3. పేతురు పత్రిక పనిని సంపూర్తి చేయుటకు క్రైస్తవుల గుర్తింపునకు పేతురు ఉపయోగము ఎలా పనిచేసినది? రెండు పత్రికల ప్రధాన పని ఏమి? క్రైస్తవుల గుర్తింపు అతని/ఆమె సహజ ఉన్నత అవసరతల తృప్తికి ఎలా సంబంధించి యున్నవి?
4. అపొస్తలుల ప్రభుత్వము మరియు పెద్దల యొక్క అధికారము ఎలా వేరైనవి?
5. క్రొత్తనిబంధన పత్రికలలో కృపా సమాధానములు వాడుకగా జొప్పింపబడినప్పటికి క్రైస్తవులు దీనినెందుకు కేవలం ఆచారవిధి రూపకమైనదిగా ఆలోచించారు? క్రైస్తవ జీవితములో కృపాసమాధానములు ఒకదానికొకటి ఎలా సంబంధము కలిగి యున్నవి?
6. "ప్రభువు దయాళుడని" విశ్వాసులైన క్రైస్తవులు ఎలా "రుచి చూచి ఎరుగుతారు?"